## ఇంజక్షన్లు వాడకుండా వాళ్ల అమ్మాయి జబ్బుకుదిర్చిన ఇంటిడాక్టరు,

# వాళ్లమ్మాయి జబ్బుకి తగ్గ డాక్టరు

(చిన్న కథ)

రచయిత

శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

౧

'ముత్యంలాంటి పిల్ల'

'ఆదంపతులికి రాతగ్గ కష్టం ...దు ఇది.'

'కాకపోయినా అన్ని మారా...ళ్ళతో అయిన పెళ్ళి ఇంతకం...'

'ఏరికోరి చేసుకున్నందుకు, మ... మొగుడూ, పెళ్లాం మొహాలేనా ...సుకోలేదు.'

'ఆవూదూడా వుండగా మధ్యని ...ంజార్చినట్లు వాళ్ళకీ వాళ్ళకీ ప...గా లేకపోయినా మధ్యవచ్చిన ...ళ్ల హంగామా ఎక్కువైంది.'

ఒకనాటి సాయంత్రం ఆరుగంలవేళ కొందరు స్త్రీలు రామారావుగారి యింటినుంచి పైవిధం... మాట్లాడుకుంటూ ఇళ్లకు జేరు...న్నారు.

సంక్రాంతిపండగ సందడులు ...ర్తిఅయి వారంరోజులౌతోంది. ...లు ఎస్.ఏ లు పూర్తిచేసు... ఉద్యోగప్రయత్నాల ...వున్న అల్లుళ్లు కొందరు యింకా అత్తవారిళ్లలోనే వున్నారు పండగకు రెండురోజులు ముందే ఉట్లకెక్కిన అరిశెలబెందెలు యింకా క్రిందకు దిగలేదు వియ్యాలవారి అంపకాల సందడిలో వున్న కొందరి యిళ్లల్లో బొమ్మలకొలువులు యింకా బల్లలమీదే వున్నాయి. పండగకు అల్లుళ్ల పరిశీలన నిమిత్తం తెచ్చిన బట్టలమూటలు కొట్లకు యింకా జేరలేదు బొమ్మలనోములు రేపటితో ఆఖరు. బాలికలు కొందరు వాలాడింపు ప్రయత్నంలో బంతిపూల కోసం అదే పనిగా అందరిళ్లకూ తిరుగుతూ వున్నారు. రామారావుగారింట్లో పండగసందడు లేమీ కనిపించడంలేదు రెండురోజులై వారింట్లో పొయ్యి రాజలేదనే చెప్పవచ్చు. వారికుమార్తె లక్ష్మికి వారంరోజులై చాలా జబ్బుగావుంది. రోగిస్థితి ఒకరోజుకంటె ఒకరోజు మరీ ఆందోళనకి కారణమవుతోంది వచ్చేపోయే డాక్టర్లతోటీ, చేతి నాడెం చూడడానికి వచ్చే తెనుగు వైద్యులతోటీ, సానుభూతి చూపించడానికి వచ్చే ఇరుగుపొరుగు వారితోటీ వారిల్లు చాలా గడబిడగావుంది. అందరిముఖాలు నిరాశనే చూపిస్తున్నాయి.

౨

రామారావుగారు కాకినాడలో పేరుపొందిన వకీలు. ధనసంపాదనలో ఆయన మధ్యమశ్రేణిలో వాడైనా- మంచితనము పరోపకారము, నలుగురితో ఐకమత్యము, వీట్లలో మాత్రము ఆయనపేరు ఉత్తమశ్రేణిలోనే వుంటుంది. ఆయనవల్ల యింతో అంతో ఉపకారం పొందనివాళ్లు సామాన్యంగా వుండరు. ఆయనభార్యా సీతమ్మ భర్తకు అన్నివిధాలా అనుకూలవతిఐన భార్య. ధార్మిక విషయములపట్ల రామారావుగారు కానీ ఖర్చుచేద్దామన్నచోట ఆవిడ అర్ధణా ఖర్చుచేద్దామంటుంది.

లక్ష్మి రామారావుగారి ఏకపుత్రిక నిజానికి రామారావుగారు పూర్వాచారాల్ని అతిక్రమించలేనివాడైనప్పటికి శారదాశాసనాన్ని మాత్రం ధిక్కరించలేక పోవడంచేత, లక్ష్మిపెళ్లి పద్నాలుగో ...వచ్చేదాకా ఆపడం వారికి తప్పిందకాదు భార్యాభర్తలిద్దరూ వివేకవంతులవడంచేత లక్ష్మిపెళ్లివిషయంలో వారేమీ గొంతెమ్మకోరి

లు పెట్టుకోలేరు అమ్మాయికి చ్చితే, మాకువచ్చినట్టే అనేది తమ్మ రామారావుగారి అల్లుడు శ్వనాథం విశ్వనాథం బి.ఏ, మొటి సంవత్సరం చదువుతున్నాడు. తాలుకు దరిదాపుగా పదిహేను ందలు వచ్చే భూములు అతడి కున్నాయి. విశ్వనాథం చదువు ప్రారాలలో వుండగానే తండ్రి గతించడం. నాటినుంచీ మేనమామ శేషయ్యే ఆతడి బాధ్యత అంతా వహించడం, అనుకోకుండా జరిగి పోయాయి విశ్వనాథంతల్లి చాలా అమాయకురాలు దేనికేనా మనసులో మథనపడుతుందిగాని అన్నదట నోరువిత్తలేదు ఏమేనా అంటే మీరిప్పలేవో మీరేపడం డని వ్యవహారాలు చక్కపెట్టడం మానేస్తాడేమోనని ఆవిడభయం—

విశ్వనాథానికి తనచదువు గొడవ గో ఇతరగొడవలేమీంపట్టవు. ఈ కాలపు యువకులందరిలాగే విశ్వనాథానికూడా అన్నీ నూతన్నాశయాలు. రామకృష్ణపరమహంస, వివేకానందుడుఅంటే అతడికిచాలా గురి 'పదిమాటలుచెప్పడంకంటె ఒకపనిచేసిచూపడంమంచి' దంటాడు విశ్వనాథం. శేషయ్య ఆరు మూడుచేసినా! మూడారుచేసినా! చూసీచూడనట్టు వూరుకోవడం, విశ్వనాథానికి తప్పనిసరిగా స్వభావమైపోయింది. ఒక్క లక్ష్మిపెళ్ళివిషయంలోమాత్రం మేనమామమాటని వ్యతిరేకించడంతప్పిందికాదు. అతడికి రెండువేలేనాకట్నంలేందీ పెళ్లేమిటంటాడు శేషయ్య.

'కట్నంపుచ్చుకోడం నాసిద్ధాంతానికి వ్యతిరేకం' అంటాడు విశ్వనాథం.

'నిన్నగాక మొన్నటి కుర్రకుంకలకి సిద్ధాంతాలుకూడాట. ఆవేళ పెళ్ళికూతురు చూపులకివెళ్ళినప్పడు ఆపిల్లా, వీడూ ఆనవ్వులూ! ఆ గంతులూ! అప్పుడే అనుకున్నాను నేను వీడేవోమాయల్లో పడిపోతు న్నాడని' అంటాడు శేషయ్య.

చివరికి రామారావుగారిమాట నేర్పు మంచితనంవల్లనైతేనేమి, విశ్వనాథం పట్టుదలచేతనైతేనేమి తథాస్తుఅనుకోడం తప్పిందికాదు శేషయ్యకి మేనల్లుడి మైనార్టీ వదిలేలోపున ఎల్లాగైనా నాలుగు వేలు వెనకవేసుకుందామనే తలంపుతోవున్న శేషయ్యకి ఈకట్నం పుచ్చుగోకపోవడమనేది గండకత్తెరైంది. తండ్రిలేని పిల్లవాడివేపున వెడుతున్నాడుగనుకానూ, పిల్లవాడి ప్రధానసంరక్షకుడు కాబట్టీని వియ్యంకుడిగౌరవాలన్నీ తానేపొందవచ్చులే అని సమాధానపడ్డాడు. కట్నాలులేకుండా పెళ్లిళ్లు కుదిరిన చోట లాంఛనాలు భాగాజరుపుతారని అతడు వినివున్నాడు ఆడబడుచు వేరేలేదుగనుక తనకూతుర్నే ఆడబడుచుస్థానంలో కూచోబెట్టి ఆలాంఛనాలన్నీ తానే రాబడుదామనికూడా శేషయ్యకు ఆలోచన కలిగింది.

అయిదురోజులూ పెళ్ళయితే చాలావైభవంగాజరిగిందిగాని శేషయ్యకుమాత్రం అనుకొన్నముచ్చటొక్కటేనా తీరలేదు అప్పగింతలో రామారావుగారు శేషయ్యపెట్టిన శేలంచాపు ఆతగాణ్ణి ఏమిమెత్తబరచలేకపోయింది.

ఇది గతించినవిషయం,

## 3

లక్ష్మి పెండ్లిఅయి కాలం...

# నిద్రలేమి

దినమంతయు విశేషముగ పని చేయుటచే అలసట చెందిన స...ములను నీవు విశ్రాంతి తీసికొను రాత్రి సమయమున సౌమ్యపరచి, వానికి తిరిగి బలము కలిగించి, క్రొత్త ఓజస్సునిచ్చి, పోయిన శక్తిని తిరిగి పూరించి, నీకు సుఖనిద్ర కలుగునట్లు చేయుటకు

# జీవామృతం

అమోఘమైన రసాయనము

ప్రతిదినము పడుకకు చేరుటకు ముందు ఒకటి లేక రెండు స్పూనులు చొప్పున పుచ్చుకొనుచుండుచో అద్భుతముగ పనిచేయును

మైమఱచినని ద్రయే మంచి ఆరోగ్యము

మాన్యుఫాక్చరర్లు

## ఆయుర్వేదాశ్రమము

మదరాసు.

ఈ రెండేళ్లు జరిగాయి విశ్వనాథం ...రిగి అత్తవారింటికి ఏపండగకూ, ...ఖరికి మనుగుడుపులకేనా రాలేదు. రామారావుగారు స్వయంగా మూ...డు, నాలుగుసార్లేనా వెళ్లాడు అల్లు...డ్ని పిలవడానికి. శేషయ్య 'నా దేముంది మీయిష్టం మీఅల్లుడియిష్టం'-అంటాడు.వియ్యపురాలు ఏదో అనబోయి, మళ్ళీ అన్న వేపుచూసి వూరుకుంటుంది. విశ్వనాథం అసలు కనబడడు. ఏదో వూరువెళ్లేడంటారు, ఇదీతంతు. లక్ష్మి యీ ఏడు బొమ్మలనోముపట్టలేదు. ఎప్పుడు చూసినా మౌనంగా ఏదోఆలోచిస్తున్నట్టు వుంటుంది ఈమారు కూడా రామారావుగారు విశ్వనాథాన్ని పిలవడానికివెళ్లి ముఖమింత చేసుగుని వచ్చేశాడు.

పండగ మూడురోజులూ ఏదో విధంగా గడిచిపోయాయి. కనుము నాడురాత్రికే లక్ష్మికి కొద్దిగా జ్వరం అంకురంచింది. మొదట పండగల్లో ఏవో అవీ యివీ తినడంచేత వచ్చిందనుకున్నారు. గాని నాలుగైదురోజుల్లోనే వ్యాధి తేలికైంది కాదని తేలింది. వచ్చేపోయే డాక్టర్లకి మితిలేదు. అసలు, జబ్బుఇది అని ఎవరూ నిర్ణయించలేకుండా వున్నారు 'ఏదోగుండెజబ్బు బాపతు' అంటాడు జిల్లాడాక్టరు 'శేషటిదాకాగడిస్తే, కొత్త ఇంజక్షనులువస్తాయి వాడిచూస్తాను. ఆపైన భగవదేచ్ఛ' అంటాడు.కొనే సీసాలు కొంటున్నారు పోసేమందులు పోస్తున్నారు. లక్ష్మిస్థితిమాత్రం కుండల్లోకివచ్చింది. నాడికూడా చాలాసీరశించిందంటాడు. తెనుగు వైద్యుడు వెంకటాచార్లు లక్ష్మి ఎంతసేపూ కళ్లుమూసుగుని తన బాధేదో తానుపడడమేగాని తల్లితోనేనా ఒక్కక్షణం పలకడంలేదు.

'ప్రాణం వున్నంతశేపూ పిలిస్తే పలక'మంటుంది సీతమ్మ. రాత్రి పన్నెండు గంటలౌతుంది. రామారావుగారింట్లో చాలానిశ్శబ్దంగా వుంది. వచ్చేపోయేవారి సందడి ఇప్పుడిప్పుడే కాస్తతగ్గింది లాంతర్లు రెండు పెద్దవిగా వెలుగుతూ వున్నాయి అశిస్టెంటు డాక్టరొకడు పడకకుర్చీమీద కాళ్లుజాపుకుని రెండు మూడు సిగరెట్ల సహాయంతో నిద్దరపోతున్నాడు. ప్రక్కనే ఇంజక్షన్ పరికరాలతోవున్న మందుల బాగీ తెరచిపెట్టివుంది. వెంకటాచార్యులు 'నాపనేమన్నావుంటే లేపండి' అని చెప్పి మందులసంచి తలక్రింద పెట్టుగుని తుంగచాపమీద కాళ్లుజాపుగు పడుకున్నాడు. మధ్య, మధ్య ఆతడి గుర్రుమాత్రం నిశ్శబ్దాన్ని భంగంచేస్తోంది. రామారావుగారు, శీతమ్మ లక్ష్మి మంచందగ్గిర ఒకగివేపు ఒకరు చూస్తూ కూచున్నారు. అప్పుడు ఆ దంపతుల కిద్దరకూ ఏమిమాటలు జరుగుతున్నాయో యవి వారికేగాని యితరులకు వినపడ్డంలేదు.

'ఎంతలో ఎంతముంచుగువచ్చిందండీ!'

'విధికృతం! అడ్డేవాడులేడు'

'నాబిడ్డ నాకు దక్కుతుందా?'

'ఎవర్నడగం? ఆరామచంద్రమూర్తి అడ్డపడాలిగాని'

'హుః- ఎంత ముచ్చటపడింది, బిడ్డ. మళ్ళీ మొగుడుమొహం చూడనేనా లేదు.'

'ముందే నీతో చెబితే బాధపడతావని చెప్పలేదు. ప్రొద్దున్న విశ్వనాథానికి టెలిగ్రాంఇచ్చాను చూడదలచివవాళ్లు రావలసింది అని ఇచ్చాను. 'ఇంతకంటె మనం ఏంజేస్తాం? పాపం అతడిమనస్సులో ఎంతబాధపడుతున్నాడో! ఒకళ్లలాంటివాడుకాడతను. అంతా ఆ శేషయ్యగాడి కుట్ర.'

'ఒకళ్లననేదేముందీ, మనకర్మ. నాయనా వెంకటేశ్వర్లూ! తం విశ్వనాథంవచ్చి నాబిడ్డకంటబడి తెల్లారేటప్పటికి మాలక్ష్మి జబ్బతిరుగుమొహంబడితే, నీకొండెక్కుతాం. నీకనివారాలుంటాం .

'అదుగో మళ్లీ వెర్రిలో బడుతున్నావు. ఇందుకే నీతో

ఇంతలో వీధితలుపు యెవరో కొట్టినట్టయింది. వచ్చినవారెవరో తెలియదుగాని తలుపుమాత్రం ఉండుండి మెల్లగా కొడుతున్నారు.

ఎవరో పొరుగువాళ్లు మళ్లీ వచ్చారనుకుంటూ, సీతమ్మ తలుపు తియ్యడానికి లేచింది. విశ్వనాథం వచ్చాడేమో అని ఓపక్క మనస్సు అందిగాని అల్లాఎందుకౌతుందని రెండోపక్క మనస్సు సమాధానం చెప్పింది.

సీతమ్మ తలుపు ఇంకా తీశిందో

[౪౫-వ పేజీ చూడుడు.